



'ఏముంది నాయనా! అంతా మిథ్య' అంటుంటారు చలమయ్యగారు.

చలమయ్యగారితో ఓ అరగంటసేపు మాట్లాడితే, ఆ అరగంటలో ఈ మాట నాలుగైదు సార్లన్నా వినిపిస్తుంది.

అది చలమయ్యగారి హితవు. అది చలమయ్యగారి హెచ్చరిక. అది చలమయ్యగారి నినాదం.

అంటే అన్నారుగానీ, తింటున్న తిండి, చదువుతున్న పుస్తకం, చూస్తున్న సినిమా, చేస్తున్న సంసారం—యివన్నీ అబద్ధమనుకోడానికి మనసెలా ఒప్పుతుంది? ఒకవేళ ఒప్పిందిబో, ఆ తరువాత ప్రపంచంలో జీవనోత్సాహం ఎలా నిలుస్తుంది?

కానీ, చలమయ్య గారైనా సంసారం చేయడం మానుకోలేదుగదా! సిరి వలచివచ్చి తన యింట్లో పడుతున్నంత మేరకు దాన్నే పదిల పరుచుకోడంలో అజాగ్రత్త వహించలేదుగదా! పుస్తకాల ధ్యాస అయితే లేదుగానీ, పంచాంగం చూడక తప్పదు గదా! వినోదాలంటే తనకు సరిపడవుగానీ, హరికథ అని తెలిస్తే, పదిమైళ్ళ దూరమైనా నడిచి వెళ్ళడం పరిపాటేగదా!

చెప్పే మాటకు, చేసే పనికి పొంతన లేకపోతే అట్టి వ్యక్తిని గురించి లోకంలో విమర్శలు చెలరేగడం సహజం. చలమయ్యగారిని గురించి నలుగురూ నాలుగు మాటలనుకుంటారు. పై గుడ్డ విదిలించి భుజాన వేసుకుని భార్యా బిడ్డలతో ఆయన కాందిశీకుడిలా లింగాలపురం ప్రవేశించడం మిథ్యకాదే! ఆనాటికి చేత చిల్లిగవ్వయినా లేని ఈ ఆసామి కాలక్రమాన అంచలంచెలుగా దారిద్ర్యాటవిని నిర్మూలించి, మెట్లు మెట్లుగా ఐశ్వర్య శిఖరాన్ని అధిరోహించడం మిథ్యకాదే! ఇస్తున్న చేతికీ పుచ్చుకుంటున్న చేతికీ తప్ప మూడో వ్యక్తికి తెలియకుండా నిమ్మళంగా సాగించుకుపోతున్న వడ్డీ వ్యాపారం మూలంగా ఆయన— ఇంట శ్రీదేవి పాద—నూపురాల గలంగలలు వినిపించడం మిథ్య కాదే! ఐతే ఆయన మిథ్య మిథ్య అంటున్నదేది?

ఏది మిథ్య? ఏది మిథ్యకాదు?— అన్నది ఆది కాలంనుంచీ మానవుణ్ణి వెంటాడుతున్న జిజ్ఞాస. ఆ మీమాంసకు ఈ లోకంలో సజీవమైన ప్రచార సాధనంగా కనిపించే చిత్రమైన వ్యక్తి చలమయ్యగారు!

కానైతే, ఏ మాట కామాటే చెప్పుకోవాలి. చలమయ్యగారు వట్టి సిద్ధాంతి మాత్రమే! (సిద్ధాంతము చేయువాడు సిద్ధాంతి అన్నభావంలో) తన సిద్ధాంతానికి ఆయన వ్యాఖ్యానం చెప్పడు. 'అసలు తెలిసిచస్తే గదండీ చెప్పడానికి! అదొక ఊతపదం, అంతే గానీ, దానికి మరెట్టి విశేషార్థమూలేదు— ఉండదు' అన్నది పలువురి అభిప్రాయం.

ఏమిటో మరి! నిజము దేవు డెరుగు, నీరు పల్లమెరుగు అంటారు పెద్దలు. ఏ పుట్టలో ఏ పాముంటుందో ఎవ్వరికి తెలుసు? చలమయ్యగారా! సామాన్యులుకాదు. సామాన్యులు కాదన్న మాటకు మాత్రం వ్యాఖ్యానాలు అనవసరం. ఆ విషయం అవగతం కావడానికి ఒకసారి ఆయన్ను ఎగాదిగా చూస్తేచాలు!

కానీ, ఆకారాన్ని గురించి చెప్పడంకంటే, మొదట ప్రయోజకత్వాన్ని గురించి ముచ్చటించుకోడం సముచితమేమోననిపిస్తుంది. ఎందుకంటే ఆకారం ఎంతటి గొప్పదైనా, అది ఈ విశాల ప్రపంచంలో ఆక్రమించే జాగా మాత్రం మిక్కిలి పరిమితం! ప్రయోజకత్వం సంగతి అలా కాదు. అది గాలిలా దిక్కులకు విస్తరిస్తుంది. కాంతిలా దూరదూరాలకు కనిపిస్తుంది

తొడుక్కునే దుస్తులను బట్టి ప్రయోజకత్వానికి రెండు పేర్లు వాడుకలో ఉన్నాయి. మంచి

"ఈరోజా ఎటువైపు వెడదామంటావ్ ?"

"కమలా నెహ్రూ పార్కుకు వెడదామని చెప్పాను. కాని, నాలుగుంపావుకు కుముదని రమ్మని కబురు చేశాను. తను రావటంతో, నేను రాను. మీ రిద్దరూ వెడతారు. రేపటి ప్రోగ్రాం నువ్వే అతడితో చెప్పు."

"అతడిని చూశాక ఏ సంగతీ చెపుతాను" అంది నళిని.

రత్న నళినికి కాస్త దూరంగా జరిగి నిల్చుని పరీక్షగా చూసింది.

నళిని పదిమందిలో ఉన్నా, ప్రత్యేకంగా కనిపించే అందగత్తె. రత్నకు పినతండ్రి కూతురు. ఆ సంవత్సరమే బి. ఏ. పాసయింది. ఒక స్కూలులో టీచరుగా పని చేస్తోంది. నళిని తల్లి దండ్రులు ఆమెకు పెళ్లి చెయ్యాలని ఆతుర పడుతున్నారు గాని, మంచి సంబంధం దొరక్క ఊరుకున్నారు.

నళిని కళ్లల్లో ఆనందం లాస్యం చేస్తోంది. అందమైన పెదవులమీద మందహాసం వెలుగు తోంది. చంచలతతో ఆమె కళ్లు మిలమిలా మెరిసిపోతున్నాయి. పసిపాపల కుండే నిర్మలమైన దేహకాంతి ఆమె నడచిన పరిసరాలకంతా వెలుగును విరజిమ్ముతోంది.

# తామరకొలను

తన అందాన్ని కనిపించేలా అలంకరించు కునే నేర్పు ఉందామెకు.

రత్న ఆమెవైపు చూసి తృప్తిగా నిట్టూర్చింది. నళిని టీ తాగి లేచేటంతలో, రమేష్ లేచి వచ్చాడు.

రత్న ఇద్దర్నీ ఒకరి కొకరికి పరిచయం చేసింది

"నమస్తే" అంది నళిని చేతులు జోడిస్తూ.

అప్పుడే నిద్రనుండి లేచి వచ్చిన రమేశుడి కళ్లు ఎర్రగా ఉన్నాయి. నిద్ర మత్తు వదలని మొహం పసిపిల్లాడి మొహంలా ఉంది. చెదరిన ఉంగరాల జుట్టు నుదురునంతా కప్పేసింది.

"అందగాడు" అని మనసులోనే అనుకుంది నళిని.

పదిహేను నిమిషాల్లో బయటికి వెళ్లటానికి సిద్ధమై నిల్చున్నాడు రమేశ్. రత్న కూడా వెళ్లే సన్నాహంలోనే ఉంది కాని, ఆమె కళ్లంతా వీధి తలుపు వైపే ఉన్నాయి.

"కుముద ఇంకా రాలేదేం చెప్మా" అని మాటి మాటికీ ఆ తలుపువైపు చూస్తోంది రత్న. లేని పనిని వెతుక్కుంటూ కాలయాపన చెయ్యసాగింది. ఆఖరికి కుముద కనిపించేసరికి దేవుడి దర్శన మంత సంతోషమయింది రత్నకు. కుముదను పలకరించి కూర్చోబెట్టి, రమేశుడితో:

"మీరు వెళ్లిరండి. రాకరాక కుముద వచ్చింది. రేపు కావాలంటే అందరం వెడదాం" అంది.

రమేశుడికి ఏం చెయ్యాలో తోచలేదు. నళిని మౌనంగా రమేశుడివైపు చూసింది, రత్నవైపు చూసింది. ఆఖరికి,

"పోనీ, రేపే అందరం కలిసి వెడదాం" అంది.

రత్న ఒప్పుకోలేదు: "నావల్ల మీరు ఆగి పోవటం ఎందుకూ ? మీరు వెళ్లిరండి" అంది.

రమేశ్ ఏమనటానికీ వీల్లేకపోయింది. మొత్త బట్ట గొంతెంచుకున్నవాడిలా నళినితో బయ ల్దేరాడు.

అంతవరకూ కుముద మాట్లాడకుండా కూర్చు న్నది రత్న అదృష్టమే అనాలి. వాళ్లు వెళ్లి పోగానే, రత్న—వీపుమీద చిన్నగా కొట్టి, "ఏమిటే గొడవ" అంది.

"ఏం లేదే. నిన్ను చూద్దామనిపించింది రమ్మ న్నాను" అంది రత్న.

కాని, తరువాత కబుర్లలో ఆసక్తి లేక రత్న పరధ్యానంగా ఉండటం కుముద గమనించింది.

నిజంగా తనను చూడాలని ఆత్రంతో పిలిపిం చిన రత్నేనా తను ?

(శేషం)

---

# మిథ్య

13—పేజీ తరువాయి

లేదు. ఉన్నట్టుండి కాయలా పడినట్టు పడి, యిక పరవాలేదు, పథ్యం పుచ్చుకోవచ్చు ననుకుంటున్న సమయంలో జబ్బు మళ్ళీ తిరగబెట్టి, ఆయన హఠాత్తుగా జగన్నాటకం నుంచి నిర్గమించారు.

పట్నంలో ఉద్యోగం చేస్తున్న జ్యేష్ఠపుత్రుడు గోపాలం, వార్త తెలియగానే నెలరోజులు సెలవు పెట్టి యింటికి పరుగెత్తివచ్చాడు. ఉత్తర క్రియ లన్నీ యథావిధిగా నెరవేర్చాడు. చదువుకోవల సిన తమ్ముళ్ళు, పెళ్ళికావలసిన చెల్లెళ్ళు వున్న ఈ కుటుంబంలో తండ్రి తన నెక్కడ దిగవిడిచి పోయాడన్న విషయాన్ని గురించి ఆలోచించుకోడా నికి సెలవుల్లో యింకా ఏడెనిమిదిరోజులు మిగిలి వున్నాయి.

"ఒకసారి చలమయ్యగారితో మాట్లాడి వస్తుంటావా, అమ్మా" అన్నాడు గోపాలం.

"మాట్లాడి రా గోపాలం ! మీ నాన్నగారి ఆచూకీలు చలమయ్యగారికి తప్పా మరొకరికి తెలి యవు. పైగా, వున్న అప్పేదో ఆయన దగ్గరే వుంది. మాట్లాడు...." అంది పార్వతమ్మ.

గోపాలం బయల్దేరుతుండగా ఆమె మళ్ళీ పిలి చింది:

"అన్నట్టు రాధ నొకసారి రమ్మంటావా గోపా లం ! పందిరిలో మల్లెపువ్వులు పూస్తున్నాయి.."

"పువ్వులు పూస్తే, రాధెందుకమ్మా ! ఇంట్లో ఆడబిడ్డలు లేరా ?"

గోపాలం మాటల్లో లీలగా పొడగట్టిన కోపాన్ని పసిగట్టి పార్వతమ్మ విస్తుపోయింది. తన మాటల్లో గోపాలానికి కోపకారణం కావలసిన అంశమేదీ లేదే ! ఐనా ఆమె సముదాయింపుగా "అది కాదురా గోపాలం! పూలతో దండ—గుచ్చడం రాధకైతే బాగా చేతనౌను...." అంది.

గోపాలం వెళ్ళేసరికి చలమయ్యగారు యింట్లో లేరు. బావొచ్చాడు, బావొచ్చాడు అంటూ యిల్లంతా మారుమ్రోగిపోతున్న పిల్లల కలకలం మధ్య గోపాలం దిక్కులు చూస్తూ నిల్చున్నాడు. కూర్చోడానికి కుర్చీ చూపించి కాఫీచేసి తీసుకు రావడానికి చలమయ్యగారి భార్య వంటింటి లోప లికి వెళ్ళింది. గోపాలం దిగులుగా వున్న విషయంతో సంబంధంలేని పిల్లలు ప్రశ్నలతో అతణ్ణి వేధి స్తున్నారు.

"పట్నంలో యింజను లేకుండానే రైళ్ళు పరుగెడుతాయటగా బావా !" కళ్ళు పెద్దవిగా చేసి అడుగుతోంది వనజ చలమయ్యగారి చివరి బిడ్డ.

"అయిదు రూపాయలిస్తే, విమానాల్లో గూడా ఎక్కనిస్తారటగా బావా !" ఆశ్చర్యం వెళ్ళబోసు కుంటున్నాడు చిట్టిబాబు.

"ఎవరు చెప్పారు ?" పొడిగా అడిగాడు గోపాలం.

"ఇంకెవరు! అక్కయ్యే చెప్పింది. నువ్వు రోజూ యింజనులేని రైల్లోనే వెళ్తుంటావట ! అందుకు వనజేమందో తెలుసా బావా ! ఇంజను లేకుండా వెళ్తే రైలు పడిపోదా అంది. అక్కయ్య ఒకటే నవ్వు ! పడిపోయే రైల్లో బావ ఎక్కుతాడా వనజా! తప్పు కాదూ....అంది."

గోపాలం మనసులో చిరాకు రగులుకుంటోంది. సమస్త లోకాన్నీ ఒక ఆనంద మందిరంగా తల పోసే పసిపిల్లల మనస్తత్వంతో, తాను రాజీపడ లేడు. తానిప్పుడు అప్పుపడినవాడు. అప్పును గురించిన వివరాలు తెలుసుకోడంకోసం వచ్చాడు. ఇక్కడ తన హద్దు లేవో తాను తెలుసుకుని మెలగడం మంచిది !

పాలచెంబు చేత బట్టుకొని దొడ్డి—గుమ్మం నుండా హాల్లోపలికి వచ్చిన రాధ గోపాలం కనిపించ గానే ఆగిపోయింది. ఒకప్పుడు వనజలా, చిట్టి బాబులా గోపాలం కనిపిస్తే, పైకెక్కి ఒడిలో కూర్చున్నపిల్లే రాధ ! అమ్మాయికి ఈడు రాను రానూ, వచ్చిన ఈడులో రానున్న కాలానికి చెందిన మధురమైన వూహలు తీయటి కలల్లా భాసించను భాసించనూ మనుసిగ్గుల బరువులో మల్లెమొగ్గ పోతూ, వచ్చింది రాధ !

గోపాలం కనిపించగానే తుర్రున లోపలికి పారిపోయి వుండేదే రాధ. కానీ, తండ్రిని పోగొట్టు కుని పుట్టెడు దుఃఖంలో మునిగివున్న గోపాలం బావతో తా నిప్పుడు గాకపోతే, మరెప్పుడు మాట్లాడు తుంది ? బావ మళ్ళీ ఉద్యోగానికి వెళ్ళిపోయే లోపుగా ఏదో మాట్లాడాలని, ఏదో చెప్పా కోవాలని రాధాదేవి చిన్ని హృదయంలో కోరికలు వేచివున్నాయి. గోపాలం—పలకరింపుకోసం ఎదురు చూస్తూ, కాసేపు అక్కడే నిల్చుండి పోయింది రాధ. కానీ, గోపాలం పలకరించేటట్టు లేడు. అసలు తానక్కడ నిల్చున్నదన్న విషయాన్ని అతడు గమ నించినట్టే లేదు!

రాధ మెల్లిగా లోపలికి వెళ్ళిపోయింది. కొంత సేపటికి కాఫీగ్లాసుతోసహా మళ్ళీ హాల్లోకి వచ్చింది.

గ్లాసు చేతికి తీసుకుంటూ "మీ నాన్నగారితో పనివుండి వచ్చాను" అన్నాడు గోపాలం.

రాధ—మనసు చివుక్కుమంది. చలమయ్యగారిని 'మామయ్య'గా వ్యవహరించడం గోపాలం అలవాటు. ఆ అలవాటు కెందుకు ప్రమాదం వాటిల్లాలో రాధ కర్థమైందికాదు.

"వస్తారులే బావా ! ఎవరో పిలిచారని చావిడి దాకా వెళ్ళారు" అంది రాధ.

"ఆయనతో కొంచెం మాట్లాడవలసిన పని వుంది" అన్నాడు గోపాలం.

అప్పటికి మరెవరితోనూ మాట్లాడవలసినే

వివరించేనట్టు! రాధ ఆశ్చర్యంతో గోపాలంకేసి చూసింది. అతడి ముఖంలో స్తబ్ధత తప్పితే మరేట్టి భావమూ ప్రతిఫలించడంలేదు.

అయిదారు నిముషాలవరకూ రాధ అలాగే నిల్చుండిపోయింది. అంతలో వీధిగుమ్మం దగ్గరికి కిర్రుమని చెప్పుల సవ్వడి వినిపించింది. కలత నిద్దురలో నుంచి మేలుకుంటున్నట్టుగా "అదిగో నాన్నగారొచ్చారు" అంది రాధ.

"ఓహో గోపాలమా!" అంటూ, పై కండువా తీసి వంకికి తగిలించారు చలమయ్యగారు. తరువాత వంటింటివైపు చూస్తూ "ఏమేవ్! గోపాలం వచ్చాడు. కాఫీ, గీఫీ టిఫినూ గిఫినూ యిత్యాదు లేమైనా...." అంటూ అర్థోక్తిలో ఆగిపోయారు.

"ఇచ్చిన కాఫీ యిప్పుడే పుచ్చుకున్నాను" అన్నాడు గోపాలం.

"అలాగా గోపాలం! నువ్వింకా ఆవిడగారి కంట పడలేదేమో ననుకున్నాను. వద్దావన్నమాట. ఒకటి రెండు రోజులుగా నువ్వు కనిపించకపోతే మీ ఇంటికి వద్దామని గూడా అనుకుంటున్నాను. అంతలో నువ్వే వచ్చేశావు...."

గోపాలం యిలా అనుకున్నాడు— అప్పిచ్చిన వాడు అప్రమత్తుడుగా ఉండటం న్యాయమే! ఇలాగే ఇంకొక వారంరోజులు గడిచిపోతే, తాను పట్టణానికి వెళ్ళిపోతాడు. అప్పుడు తనకోసమని చలమయ్యగారెక్కడ రైలు ఖర్చులు దండగ పెట్టుకోగలరు!

"అందుకోసమే వచ్చాను" అన్నాడు గోపాలం.

"ఎందుకోసం?" విస్మయం ప్రకటించారు చలమయ్యగారు.

అబ్బో, ఎంత గడసరతనమనిపించింది గోపాలానికి!

"మీకు తెలియందేముంది?"— నింపాదిగా ప్రారంభించాడు గోపాలం. "పద్దారు; లేచారు. నాన్నగారు కట్టెకడతేర్చుకుని వెళ్ళిపోయారు. వెళ్తూ, వెళ్తూ ఆయన చేసిన పని సంసారభారాన్ని నాభుజాల పైన మోపడం.."

"దానికేముందిలే గోపాలం!" అడ్డు తగిలారు చలమయ్యగారు— "పుట్టడం గిట్టడంకోసమే వచ్చేవాడు పిచ్చివాడుకాడు. ఎవరికైనా ఆఖరు గమ్యస్థానం అదే! కాలం తీరింది; నాన్నగారు పోయారు. అందుకు చింతిస్తూ కూచుంటామా గోపాలం."

చలమయ్యగారి సానుభూతి గోపాలంలోని చిరాకు మరింతగా రగులుకోడానికి మాత్రమే తోడ్పడింది.

"చింతించగూడదనే మీబోటి పెద్దలంటారు. కానీ సుఖ దుఃఖాలకు అతీతంగా నిర్లిప్తత వహించి గుండ్రాయిలా కూర్చోగలగడం అంత సులభమైన పని గాదు..."

"నిజమే, నిజమే! ఏదో మాట వరసకు అన్నాను గానీ, నాకు మాత్రం తెలియదా గోపాలం...."

"అందుకే మీకు తెలియందేముంది— అని మొట్టమొదటే చెప్పుకున్నాను...."

చలమయ్యగారు బిక్కమొగంపెట్టి "ఇంతకూ నువ్వు చెప్పేదేమిటి గోపాలం?" అన్నాడు.

"అదే కుటుంబం సంగతి. పరుగెడుతున్న బస్సులో నుంచి డ్రయివరు క్రిందకి దూకేశాడు. అంతకుముందు స్టీరింగు ముట్టుకోని కొత్తవ్యక్తి దాన్నినడిపించే బాధ్యతను స్వీకరించాడు. మార్గమా మిట్టపల్లాల రోడ్డు. గుట్టల నడుమ దారి ఇరుకుగా గూడావుంది. నిమిషానికొకటి రెండు శకటాలు శరవేగంతో ఎదురవుతున్నాయి...."

"అధైర్య పడుతున్నావా గోపాలం! పైన భగవంతుడు లేడా!"

"కానీ, భగవంతుడు స్వయంగా వచ్చి ఆదుకోడానికి నే నేమంత భక్తుణ్ణి గాను. పైగా ఆపద్బాంధవుడనీ, అనాథ రక్షకుడనీ నాలుగు మంచి మాటలు చెబితే కార్యం చక్కబెట్టి వెళ్ళడానికి భగవంతుడంత బోళారాయుడని గూడా నే ననుకోను. ముఖస్తుతులకు ఉబ్బిపోయేవారి లిస్టులో చేర్చి, భగవంతుణ్ణి మామూలు ఉద్యోగుల స్థాయికి దిగలాగడమంటే నాకు అసహ్యం. మానవుడికి అంతో ఇంతో స్వప్రయత్నం అవసరమని నా ఊహ...."

"అబ్బబ్బ, చంపేస్తున్నావయ్యా గోపాలం! అసలు సంగతేమిటో చెప్పరాదూ?"

## మిథ్య

ఒక పెద్ద శాస్త్రజ్ఞుడు, ఆయన భార్య ఆఫ్రికాలో పరిశోధనల నిమిత్తమై తిరుగుతూ ఉండగా నరమాంస భక్షకులు పట్టుకున్నారు. వారి నాయకుడు మాత్రం "నలభై ఏళ్ల పైనవారిని తినడం నాకిష్టంలేదు!" అన్నాడు. "నా భార్య తన నిజం వయస్సు చెప్పడం అదే మొదటిసారి అనుకోండి," అన్నాడు శా.

వి. కే. వి.

"చెప్పుకుందామనే వచ్చాను. నాన్నగారిలా కళ్ళు మూసుకుని ప్రయాణం చేయడమంటే నాకు భయం...."

"మూసుకోమని ఎవరన్నారు?"

"కానీ, తెరచుకోనివ్వాలిగదా!"

"అర్థమైంది గోపాలం!" పైకి లేస్తూ అన్నారు చలమయ్యగారు. "నువ్వు కాగితాలూ అవీ చూడాలనుకుంటున్నావన్నమాట.."

లాంతరు వెలుగులో అరగంటసేపు కాగితాలు పరిశీలిస్తూ గడిపాడు గోపాలం. జగన్నాథంగారు చలమయ్యగారికి వ్రాసియిచ్చినవే గాక, ఆ కాగితాల కట్టలో ఆయన యితరులకు వ్రాసిఇచ్చిన ప్రోనోట్లుగూడా వున్నాయి. ప్రవాహానికి ఎదురుపడి నడుస్తూ నదీ జన్మస్థానాన్ని అన్వేషిస్తున్న వాడిలా నాన్నగారి ఋణానంద సామ్రాజ్యం తాలూకు పుట్టుపూర్వోత్తరాలను ఆరా—దీయ దలచుకున్న గోపాలానికి అనేక కొత్తవిషయాలు తెలిసివచ్చాయి. అదే పనిగా అప్పుచేయడమే గాని జగన్నాథంగారు ఒక్క పత్రంలోనైనా చెల్లు వేయించిన పాపాన పోలేదు. మూడేళ్ళ వ్యవధి పూర్తికాగానే అసలుకు అయిన వడ్డీ కలిపి ఆ కొత్తమొత్తానికి కొత్తగా ప్రోనోటు వ్రాసియిచ్చే పద్ధతిలో, యిచ్చిన అప్పు ఋణదాతకు బంగారు బాతులా గ్రుడ్లు పెడుతుంది. ఆ గ్రుడ్లను పొదిగించి పిల్లలు చేయించుకోడం ఋణదాతల స్వభావం.

ఈ చక్రవడ్డీ సాంప్రదాయంలో ఋణదాతలకు ఆదర్శప్రాయు డనదగినవారు చలమయ్యగారు.

"ఏనా నాకు తెలియక అడుగుతున్నాను గోపాలం! పట్టింపుగా అడిగితే చూపుతున్నాను గానీ, యిప్పుడు నీకేం తొందరొచ్చిందో చెప్పు...." సౌమనయంగా అడుగుతున్నారు చలమయ్యగారు.

"నిజమే! తొందరపడినా! యిప్పుడు చేయగలిగిందేమీలేదు...."

"అంటే?"

"ఏముంది! జబ్బు విషమించింది. ఇప్పుడిది మామూలు చికిత్సలకు లొంగదు...."

"చూడు గోపాలం! నీ కేమైనా సందేహంగా వుండే సూటిగా అడగొచ్చు. తెలిసినంతలో నీ సందేహానికి వజావుగా సమాధానం చెప్పటానికి ప్రయత్నించగలను. అంతేగానీ గూఢంగా మాట్లాడితే నాకు అర్థమై చావదు..."

"సందేహమేమీలేదు. రివిన్యూ స్టాంపులమీద నాన్నగారి సంతకాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఏవో అవసరాలు రావడంవల్లనే ఆయన అప్పులు చేసి వుంటారు. ఇందులో నాకాశ్చర్యం కలిగిస్తున్నది ఒక్క విషయం మాత్రమే! తీసుకున్న అప్పులో ఎంతో కొంత చెల్లించాలన్న సద్బుద్ధి నాన్న గారికి కలిగివుండినా బాగుండేది! లేదు, యిచ్చిన అప్పులో ఎంతో కొంత వసూలు చేసుకోవాలన్న సదుద్దేశం మీకు కలిగివుండినా బాగుండేది! ఏదీ జరుగలేదు...."

"ఐతే మీనాన్నగారి దగ్గర నిర్బంధంగా అప్పు వసూలు చేయకపోవడం నాతప్పంటావా గోపాలం!"

"పైగా ఆయనకు నిజంగా అవసరమున్నా లేకపోయినా, మీరు ఉదారంగా అప్పుపెట్టడానికి సంసిద్ధత కనబరచారేమోనని అనుమానం.."

"కనుక యిదంతా దుశ్చింతతో గూడిన పన్నాగంలా కనిపిస్తోంది. అంతేనా గోపాలం?"

విద్యార్థి దగ్గరనుంచి సరైన జవాబు రాబట్టిన ఉపాధ్యాయుడిలా గంభీరంగా కూర్చున్నాడు. గోపాలం.

చలమయ్యగారిలో ఆగ్రహావేశాలు రగులుకోడానికి క్షణంలో సగంసేపు పట్టలేదు. ఆయన ముఖం కందగడ్డలా జేవురించిపోయింది. అసలే ఎర్రటి కళ్ళాయనవి. అవి చండ్రనిప్పుల్లా ఎర్రవారి పోయాయి. కోపంలో ఆయన నిలువునా కంపించి పోసాగాడు.

"నా ఒక్కడి దగ్గరేనా గోపాలం! ఆయన ఊరంతా అప్పుచేశాడు. మరామేకుల్లా ఆ అప్పుల వాళ్ళు మీ నాన్నగారి పీకలపైన కూర్చున్నప్పుడల్లా, నేను అడ్డుపడ్డాను. చేతినుంచి రొఖ్ఖం వెదజల్లి, కానీ వెలచేయని కాగితాలపైన పత్రాలు వ్రాయించుకొని వాటిని చూస్తూ కాలం గడిపాను. ఇదంతా నేను మీ కుటుంబానికి చేసిన అపచారమేనా గోపాలం?"

"ఉపకారం చేసినంత మేరకు నేను కృతజ్ఞుణ్ణే. కానీ కొరగాని కాగితాలని తేలికచేసి చెబుతున్నారు గానీ, వాటి విలువ మీకు తెలుసు. తంచుకుంటే

మీరు అణాపైసలతోసహా వసూలు చేయగలరు. కానీ, ఈ విషయంలో నేను మీకట్టే శ్రమకలిగించ దలచుకోలేదు"— చరాలున వెలుపలికి వచ్చేశాడు గోపాలం

"ఏమిట్రా గోపాలం ! ఏమన్నారు చలమయ్య" అంది పార్వతమ్మ.

"ఏమంటారు ! చలమయ్యగారు కార్యవాదులు. తక్కువగా మాట్లాడడం, చేయవలసిందంతా చేసి చూపించడం కార్యవాదుల లక్షణం" అన్నాడు గోపాలం.

"ఏం చేశావ్రా మరి ?" కంగారు—పడిపోతూ అడిగింది పార్వతమ్మ.

"ఇంతకంటే ఎవరు మాత్రం ఏం చేయగలరు ! చేసిన అప్పుకు ఉన్న ఆస్తి సరిపోతుంది. ఇల్లు మిగిలితే బ్రహ్మాండం...."

పార్వతమ్మ కుప్పకూరలా నేలపైన కూలిపోయింది.

* * *

గోపాలం ఊహించినట్టుగా యిల్లు మాత్రం మిగిలింది. నాలుగెకరాల సుక్షేత్రాన్ని తెగనమ్మి అతడు అప్పు కట్టేశాడు.

చేతిసంచి నిండుగా డబ్బుతో గోపాలం ప్రత్యక్షమయ్యేసరికి చలమయ్యగారి నోట మాట పెగిలిందిగాదు అప్పు చెల్లించడంకోసం అతడు పొలం అమ్మేశాడని తెలిసేసరికి ఆయన ముఖాన కత్తివేటుకు నెత్తురుచుక్కలేదు.

"ఎంత పని చేశావు గోపాలం ! బంగారంలాంటి మాగాణి అమ్మేశావా ! ఐనా, యిప్పుడేం కొంప మునిగిపోయిందని ? పోనీ, నాతో ఒక మాట చెప్ప రాదా గోపాలం ?" అంటూ ఆయన నోరువిడిచి వాపోయాడు.

గోపాలం హృదయంలో విజయగర్వం తొణికిసలాడుతోంది. ఇన్నాళ్ళ కిన్నాళ్ళకు ఈ ముసలివాడి అంతర్యం తన కిప్పుడు అవగతమైంది. చేపకు గాలంవేసి ఎర చూపినట్లుగా ఈయన మాగాణిపైన కన్నుంచి అప్పులిచ్చాడని యిప్పుడు నిస్సందేహంగా నిర్ధారణకు రావచ్చు. ఆస్తిపోతే పోయింది గానీ, తా నీముసలివాడి పాచిక పారకుండా జేశాడు !

"అప్పులేని గంజి అమృతంతో సమానమంటారు అప్పుతోనూ, నిప్పుతోనూ చెలగాటమాడటం ముప్పుకు దారితీస్తుందని గూడా చెబుతారు. ఎంత నాసిరకం బ్రతుకు బ్రతికినా, ఋణం లేకుండా బ్రతకాలన్నది నా ఆశ. ఇంతకన్నా మీకు నే నేం చెప్పగలను" అంటూ సెలవు పుచ్చుకున్నాడు గోపాలం

పది పదిహేనురోజులు గడవకముందే గోపాలానికి స్వగ్రామంనుంచీ ఉత్తరం వచ్చింది.

"చిరంజీవికి ఆశీర్వాదాలతో తల్లి వ్రాయించిన ఉత్తరం.

"ఇక్కడ మేము క్షేమం. అక్కడ యోగక్షేమములు తెలుప వలసినది. ప్రస్తుతం జాబు వ్రాయడం ఏమనగా, నీవు వెళ్ళినది మొదలు చలమయ్యగారి కుటుంబంలో గందరగోళం ప్రారంభమైంది. రాధకు ఒళ్ళు బాగుండడంలేదనీ, జ్వర లక్షణాలు తీవ్రంగా కనిపిస్తున్నాయని వాళ్ళూ వీళ్ళూ చెప్పుకోగా వినడమే గానీ, నే నటువైపు వెళ్ళలేదు. వెళ్ళకపోవడానికి యిటీవలి పరిస్థితులే కారణమని ప్రత్యేకించి నేను చెప్పవలసిన పనిలేదు. ఆ విషయం నీకే తెలుసు.

కానీ, నిన్న వెళ్ళి చూడ్డమేగదా గోపాలం ! రాధ వైఖరి అయోమయంగా వుంది. నెలరోజులప్పుడు ఈ పిల్ల నవనవలాడుతూ లేడిపిల్లలా వుత్సాహంగా తిరుగుతూ వుండినదని చెబితే యిప్పుడెవరూ నమ్మరు. గాజులు చేతులకు వదులైపోయాయి ప్రాణాలు కళ్ళల్లోకి వచ్చేశాయి. అంతగా నీరసించిపోయింది. నేను కనిపించగానే ఒడిలోకి వ్రాలిపోయింది. ఆ స్థితిలో అమ్మాయిని వదలిపెట్టి యింటికి రావడానికి కాళ్ళాడితే గదూ ! మళ్ళీ రేపొస్తానని చెప్పేదాకా రాధ నన్ను వదలిపెట్టింది గాదు.

అమ్మాయి సంగతి అలావుందా గోపాలం ! ఇక చలమయ్యగారిని గురించి చెబితే నువ్వు నమ్మనే నమ్మవు. జబ్బయితే లేదు గానీ, అంతకు మించిన మనోవ్యాధితో ఆయన సతమతమైపోతున్నట్టున్నాడు. చలమయ్యగారి భార్య చెప్పింది: నిద్రాహారాలు బొత్తిగా లేవట ! కారణ మేమై వుంటుందని అడిగాను వెర్రిబాగుల మనిషి, ఆమె ఏం చెబుతుంది ? 'గ్రహచారం వదినా' అంటూ, కన్నీళ్ళు పెట్టుకుంది.

ఇంతకు మించి నేను నీ కేం చెప్పాలో తోచడం లేదు. మీ నాన్నగారు బ్రతికుంటే యిలా జరిగేదే

రచయిత:-అయ్యా ! క్రిటిక్ గారు! మీరు నా పుస్తకాన్ని తెగదుయ్యబట్టారుకదా! అదింకా రిలీజు కాలేదే ఎలా?

విమర్శకుడు:-ఔను; నువ్వు బాగా రాయవని ముందే తెలుసుగా నాకు.

కె శంకర్ (మద్రాసు)

గాదు. ఆయనకు కూతుళ్ళపైనకంటే రాధపట్ల ఎక్కువ ప్రేమ. పండుగా పబ్బమూ చేసుకుంటే రాధ వచ్చేదాకా యింట్లో విస్తరి వేసేవాళ్లం కాము. నువ్వేమిటో, నీ పట్టుదలేమిటో అంతేగానీ, నీకు మనసులతోనూ, మమకారాలతోనూ పంబంధం లేదు. ఇంతకంటే నీకు నే నేమి వ్రాయించగలను ? బదులు వ్రాయి. ఎదురు చూస్తూంటాము...."

తల్లి—బోళాతనానికి ఏడవాలో, నవ్వాలో తోచిందిగాదు గోపాలానికి ! ముగిసిపోయిన కథకు సశేషమంటూ ఒకముక్క చేరుస్తుందెందు కీవిడ? జాబు నొక్కసారి చదువుకోగానే, గది తలుపులు మూసి, రోడ్డుపైకి వచ్చేశాడు గోపాలం ఆ వెళ్ళడం వెళ్ళడం నేరుగా పోస్టాఫీసుకే వెళ్ళాడు.

రోగ తీవ్రతనుబట్టి చికిత్సా విధానంలో గూడా, తీవ్రత అవసరం. వీలయినంతలో ఘాటుగానే వ్రాయదలచుకున్నాడు గోపాలం.

"ప్రియమైన తల్లికి కుమారుడు నమస్కరించి వ్రాయునది

నీ జాబు చేరినది. సంగతులు తెలిసినవి. రాధకు జబ్బుగా వుందని వ్రాశావు. చలమయ్యగారు వైద్యులు జబ్బుల్ని గురించి మనకన్నా ఆయనకు బాగా తెలుసు. కనుక రాధ జబ్బును గురించి మనం మరేమంత కంగారు పడవలసిన అవసరం లేదను కుంటాను.

పోగా, చలమయ్యగారిలో కనిపిస్తున్న మార సంగతి· ఆ మార్పుకు కారణ మేమిటో నేను చె గలను. అత్యాశ మానవుడికి ఆరోగ్యకరంగాద మీదుమిక్కిలి అపాయకరం గూడా ! ఆశ నిరాశై ప్పుడు ఎంతటివారైనా తల్లక్రిందులు గావడ సహజం. ఐనా చలమయ్యగరు బాగా డబ్బున్నవార మరో వెయ్యిరూపాయలు ఎక్కువగా పెట్టి, ఆయ మన పొలాన్ని తామే కొనుక్కోగలరు. కనుక మువ్వ కున్నంతగా ప్రమాదమేమీ లేదనీ, త్వరల ఆయన కోలుకోగలరని ఆశిస్తున్నాను

జాబులో మనసులు, మమతలు అంటూ, ఒ మాట వ్రాయించావు. నువ్వన్నట్టు వాటిని గురిం ఆలోచించడానికి నాకు ఓపిక గానీ, వ్యవధి గానీ లే పోయిన మాట నిజమే ! పుస్తకాల్లోనూ, సినిమ ల్లోనూ హృదయాలూ, హృదయాలూ ముఖ ముఖిగా కూర్చుని అలాంటి మాటలు మాట్లాడ కోడం నే నెరుగుదును. కానీ, వాస్తవిక ప్రప చంలో మనసులను, మమకారాలను త్రోసిరా నేవి వేరే వున్నాయి. నువ్వు తల్లివి గనుక మంచి పె కుమారుడికి కావలసిన శుభలక్షణాలన్నీ నాలో వున్నా యని అనుకోగలవు. ఇతరులు ఆ విధంగా అనుకోర. వాళ్ళనుకుంటున్నారని నువ్వు భావించినట్టయి అది వట్టి భ్రమమాత్రమే ! ఒకప్పటి సంగ ఏమో గానీ, ఈనాడు చలమయ్యగారి అంతస్థుకూ మన అంతస్థుకూ ఏమాత్రం పోలికలేదు. అన్ని విధా నాకన్నా మెరుగైన అల్లుడు దొరికే అవకాశ లుండగా, చలమయ్యగారు ఏరీ కోరీ నన్నే వరిం గల రనడానికి ఆధారమూ లేదు ! గాలిమేడలు కట్టు కుని, తీరా అవి కూలిపోతే విచారిస్తూ కూర్చోడ నా అభిమతం గాదు. అది నువ్వు చెప్పవలసిన హితవు గాదు . ."

సంతకం చేసి వుత్తరం పోస్టు చేశాడు గోపాలం తిరిగి వచ్చి గది—తలుపులు తెరిచాడు. మంచంపై పడుకున్నాడు. ఎందుకో గానీ, మనసు మనసులో లేదు. తన ప్రవర్తన తనకే ఎబ్బెట్టుగా వుంది తా నెవరిపైనో పంతంపూనినట్టు కసి తీర్చుకుంటున్నాడు ఎవరిపైన తనకు కసి ? రాధ పైనా ? ఆమె ఏం తప్పు చేసిందని ? ప్రేమించడమేనా ఆమె చేసిన తప్పు ? అలాగైతే ఆ మాత్రం తప్పిదం తనుగూడా చేశాడుగదా . రాధను ప్రేమించలేదని గుండెపైన చేయివేసుకుని నిబ్బరంగా చెప్పలేడ గదా .

కానీ, ఆస్తిని కాజేసి కొంపను గుండం జేయా లన్న దురాలోచనను మనసులో వుంచుకున్న చల మయ్యగారు కూతుర్ని తన కివ్వగలరని మాత్రం తా నెలా అనుకోగలడు ?

ఐనా ఈ తర్కవితర్కాలు తన కెందుకు ? ఆ చెట్టులో పుట్టిన నిప్పు ఆ చెట్టునే కాల్చేస్తుంది.

ఎడతెగని ఆలోచనలనుంచీ కలత నిద్రలోకి జారుకున్నాడు గోపాలం.

మళ్ళీ పదిరోజులుగడిచి పోయాయి.

ఓ రోజు సాయంకాలం ఆఫీసునుంచీ బయటపడి, బసకు చేరుకున్న గోపాలానికి వసారాలో తార ట్లాడుతూ సత్యం కనిపించాడు. చలమయ్యగారి మగసంతానంలో పెద్దవాడు సత్యం. హైస్కూల్లో

లేదువు; హాస్టల్లో భోజనం. అర్థంకాని పాఠాలు చెప్పించుకోడం కోసం అప్పుడప్పుడూ గోపాలం దగ్గరికి రావడం సత్యానికి అలవాటే ! కాని ఆ సాయంకాలం సత్యం అందుకోసం వచ్చినట్లు లేదు. వాడి వాలకం అదో రకంగా వుంది

"ఏమిట్రా సత్యం ! ఎందుకలా వున్నావు ?" అన్నాడు గోపాలం

"అక్కయ్యను గవర్నమెంటు—ఆసుపత్రికి తీసు

# మిథ్య

కొచ్చారు బావా! అమ్మా, నాన్న అక్కడే వున్నారు. అమ్మ నిన్ను పిలుచుకు రమ్మంది" అన్నాడు సత్యం

తనది వడకగా, సత్యందీ పరుగ్గా గోపాలం హాస్పటల్ కాంపౌండులో అడుగుపెట్టేసరికి అస్తమించబోతున్న సూర్యుడు బంగారపు ముద్దలా మెరిసిపోతున్నాడు. ద్వారం గుండా లోపలికి వస్తున్న పసిమిరంగు సూర్యకాంతి, మంచాన్ని ఆశ్రయించుకున్న రాధ ముఖంమైన పడుతోంది "ఇంజక్షను ఇచ్చి వెళ్ళారు నాయనా ! ఇప్పుడే నిద్రపట్టింది" అంది చలమయ్యగారి భార్య మంచందగ్గరనుంచి ఇవతలికి రాలేకపోయాడు గోపాలం రాధ ఈ స్థితికి రావడానికి ఎంతవరకూ కారకుడన్న ప్రశ్న భీకరంగా రొదలు వేస్తూ అతడి గుండె గూడులో సుళ్ళు తిరుగుతోంది. తలవంచుకుని మెల్లిగా




పడిన తర్వాత — బర్నాల్

బర్నాల్ నమ్మండి !

బర్నాల్ కోతలకు, నిప్పు గాయలకు, గాయములకు, పరుపులకు, పురుగు కాటులకు నిశ్చయ నివారిణి. నొప్పులను పోగొట్టును. గాయములు లేక నిప్పు గాయమునుండి స్రవించు నీరును పీల్చి శీఘ్ర శోష శమనం గలిగించును.

**బర్నాల్ ట్యూబ్ ఒకటి అందుబాటులో ఉంచుకోండి !**




**BURNOL**

బర్నాల్ ఆదర్శమైన ఆంటిసెప్టిక్ మందు 20 సం॥లకు పైగా ప్రఖ్యాతి గాంచినది.

ఫెనాక్స్, గ్లైమిక్స్ తయారు Boots చేయు బూట్స్ వారి శ్రేష్టమైన ఉత్పత్తి

NATIONAL BB 14263

బయటకు వచ్చేశాడు గోపాలం.

ఆసుపత్రి—కట్టడానికి అల్లంత దూరంలో వేపచెట్టు బోదెకు చేరగిలబడి కూర్చున్నారు చలమయ్యగారు. పెరిగిన గడ్డం; చిందర వందరగా వున్న జుత్తు; లోపలికి పోయిన కళ్ళు; మాసిపోయిన దుస్తులు. చూచిన క్షణంలో గోపాలం చలమయ్యగారిని గుర్తుపట్టలేక పోయాడు.

"కూర్చో గోపాలం !" అన్నారు చలమయ్యగారు

గోపాలం కూర్చున్నాడు.

వాకట్టుకు లోబడిన మంత్రముగ్ధుల్లా ఆ యిద్దరూ చాలాసేపు మౌనంగానే కూర్చున్నారు. సూర్యుడు అస్తమించాడు చీకటిపడింది. విద్యుద్దీపాలు వెలిగాయి.

ఉన్నట్టుండి తల పైకెత్తి "ఓ విషయం చెప్పాలి" అన్నారు చలమయ్యగారు

చలమయ్యగారి వుద్దేశ మేమిటో గోపాలానికి అర్థమైందిగాదు. ఆయన ఓ విషయం చెప్పాలంటున్నారు. ఎవరు చెప్పాలి ? తానా, లేక చలమయ్యగారా ?

"ఎందుకంటే గోపాలం—" ఆయనే ప్రారంభించారు. "ఒక మనిషి వేరొక మనిషిని అపార్థం చేసుకోడంవల్ల కలిగే నష్టాన్ని నివారించడం కోసం ! ఆ నష్టం నాకైనా కలగవచ్చు. లేదా నీకైనా కలగవచ్చు కాదా మనకిద్దరికీ కలగవచ్చు ."

"చెప్పండి" అన్నాడు గోపాలం

"నువ్వు నన్ను దురాశాపరుణ్ణిగా భావిస్తున్నావు. లోకంగూడా అలాగే భావిస్తోంది ఆ మాట నిజంగూడా కావచ్చు కానీ,వోడు వోడన్నంత మాత్రాన కుండంతా ఓడనుకోవచ్చునా గోపాలం !"

కుండ బ్రద్దలు కొట్టినట్టు నిజాన్ని తేట తెల్లంగా చెప్పేస్తున్న చలమయ్యగారివైపు తెల్లబోయి చూస్తూ, గోపాలం చేష్టలుడిగి విగ్రహంలా కూర్చున్నాడు

"ఏదో దురుద్దేశాన్ని మనసులో వుంచుకుని నేను మీ నాన్నగారికి అప్పిచ్చినట్టు మవ్వనుకుంటున్నావు. అవునా గోపాలం ! ఆ మాట నిజంకాదని నేను చెప్పినా, నువ్వు నమ్మలేవు. నిజమే ! ఒక్కొక్కప్పుడు అబద్ధాన్ని నమ్మడమే చాలా సులభం !"

"కుర్రవాణ్ణి ఏది నిజమో, ఏది అబద్ధమో తెలియనివాణ్ణి "

చలమయ్యగారి ముఖంలో కాగితం—పువ్వు లాంటి విషాద దరహాసం ఒకటి విరిసింది

"కుర్రవాళ్ళే నా గోపాలం ! నిజమేదో, నిజం కానిదేదో పెద్దవాళ్ళల్లో మాత్రం ఎందరికి తెలుసు ? ఆ రహస్యాన్ని తెలుసుకోడం బ్రహ్మజ్ఞానానికి మొదట మెట్టుకాదా గోపాలం ?"

గోపాలం నివ్వెరపోయాడు— మళ్ళీ వేదాంతమా! ఇప్పుడు గూడా ! ఈ ఆసుపత్రిలో గూడా!

"అంతంత పెద్ద విషయాలెందుకు గానీ నా ఈ ప్రస్తుత జీవితచరిత్ర కంతటికీ మూలకారణమైన ఒకానొక అబద్ధాన్ని గురించి చెప్పమంటావా గోపాలం ! ఆ విషయం తెలిసినవాళ్ళు యిద్దరే యిద్దరు. ఇప్పుడొక్కరు మాత్రమే చెప్పగలరు మరొకరు చనిపోయారు గనుక ."

చలమయ్యగారు కొనసాగించారు

"మా నాన్నగారు పురోహితులు పౌరోహిత్యమొక్కటే ఆయనకు జీవనాధారం. గంపెడుమంది బిడ్డలాయనకు. కులవృత్తి మా పెద్దన్నయ్యకు


## డాక్టర్ వృత్తి చేయండి



విరామకాలంలో ఇంటిలో పోస్టల్ ట్యూషన్ద్వారా హోమియోపతి నదివి, గవర్నమెంటు రిజిష్టర్డు కాలేజిద్వారా డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితం. వెంటనే వ్రాయండి.

**Indian Homoeopathic College,**
(APW), JULLUNDUR CITY

## తెల్లమచ్చలకు ఉచిత వైద్యము

అనేక సంవత్సరముల పరిశోధన ఫలితముగా కనిపెట్టబడిన "సోమరాజీ" ఆయుర్వేద ఔషధము తెల్లమచ్చలను నివారించును. ఒక చిన్న సీసామందు ఉచితముగా పంపబడును ఇంగ్లీషులో వ్రాయండి.

Bharat Chikitsa Kendra(B)
P O. Lal Bigha (Gaya)

## ఆదాయము కావాలంటే



ఇంటింటా కుట్టు పని నేర్చి మీ సొమ్ము ఆదా చేయండి. నేర్చు కొనుటకు ప్రత్యేక గ్రంథం—అందరు టైలర్లే రు. 5/- 266 పే. 180 బొమ్మలు, అందమైన పుల్ క్యాలికో బైండు. బెతాయింపు రు. 3–50 కత్తిరింపులు రు. 1/–. రహస్య బోధిని రు. 0–62 ఈ 4 తెలుగు. వి. పి. అదనము. జి.పున్నారావుచౌదరి,మోపర్రు,తెనాలి తా.

## నవీన తయారి
## పిక్నిక్ పాకెట్ రేడియో

జపాను పాకెట్ రేడియో. సిగరెట్ కేసుకంటే చిన్నది. తేలికైనది. స్థానికంగా ప్రపంచంలో పతిసేషను వినవచ్చును. ఇతర రేడియోల కంటే తక్కువఖర్చు.



సులభముగా ఉంచుకొనుటకుఅనువైనది. అందమైనది. లైసెన్సుతో పాటు ఉపయోగమునకు సిద్ధముగా పంపబడును. 3 సం. గ్యారంటి. నెం. LR77 ధర రు. 35/–డీలక్స్ రకం నెం. GM 156 ధర. రు. 45–50 వి పి. పి. చార్జీలు రు. 3–50 అదనం. తోలు కేసు ధర రు.5–50 ఇంగ్లీషులో వ్రాయవలెను.

**KUBER & CO**
P.O. Box 1268, DELHI 6.

PHILIPS

ధ్వనిలో క్రొత్త ప్రపంచమునకు చిహ్నము

నూతన నోవోసోనిక్ మరియు ట్రాన్సిసరు టెక్నిక్లో ప్రసిద్ధిచెందిన

# ఫిలిప్స్ రేడియో

లక్షలాది ప్రజలచే మెప్పుగాంచినది

• మరి మీరుకూడ కొని ఆనందించండి

# మోడరన్ ఆటో స్టోర్సు

కాన్వెంటు వీధి, విజయవాడ-1.
బ్రాంచి : గుడివాడ.


NVKR's

దక్కింది. మిగిలినవాళ్ళం దిక్కు కొకళ్ళంగా చిలి పోయాము చిన్ననాడు నాకంతగా చదువువచ్చింది గాదు. బాలరామాయణం, అమరాలతో పాటికా వరక లెక్కలతో అది ఆగిపోయింది సంపాదనా పరుడ్నైనా కాకపోయినా, మగవాడనిపించుకున్న ప్రతి మానవుడికి పెళ్ళయ్యే రోజులవి. అప్పటికే

## మిథ్య

నాకు పెళ్ళయింది ఎలా జీవించడం ? స్కూళ్ళ యిన్స్‌పెక్టరొకాయన దయదలచి అయిదో తరగతి వరకూ చదువుకున్నట్టు ఓ సర్టిఫికెట్టు ప్రసాదించారు. జిల్లా బోర్డు కనికరించి ఉద్యోగం యిచ్చింది. నేను లింగాలపురం రావడం అలా జరిగింది.

నా వాలకం చూచి మీ నాన్నగారు జాలిపడ్డారు ఏడెనిమిది రూపాయల సంపాదనతో బ్రతుకు గడపడం దుస్తరం గనుక, ఉద్యోగానికి తోడుగా



మరేదైనా వ్యాసంగం చూచుకోమని సలహా యిచ్చారు. బుర్ర జించుకున్నా అలాంటి వ్యాసంగమే స్ఫురించిందిగాదు.

చివరి కాయనే ఉపాయాన్ని గూడా సూచించారు —'చూడండి చలమయ్యగారూ ! పలుకుబడి లేనిదే పల్లెటూళ్ళల్లో జీవితం సాగదు—ఓహో ఆయనా! ఆయనతో ఎప్పుడైనా పనిబడుతుంది ఆయన్ను మంచిగా వుంచుకోడం అవసరం— అనే పరిజ్ఞానాన్ని ప్రతివాడిలోనూ కలిగించాలి. అందుకు తగ్గట్టుగా యికనైనా జాగుసేయకుండా మీ రేదో ఒక ఉపవృత్తిని స్వీకరించాలి. ఏదీ రాకపోయినా పిల్లలకు దృష్టిదోషం తగిలినప్పుడు వేసే మంత్రమైనా తెలియదా మీకు ?' అన్నారు

''తెలియదండీ తెలియదు'' అంటూ, ఆపాటి మంత్రమైనా తెలియనందుకు నొచ్చుకున్నాను.

'అలాగైతే ఒక పని చేయండి మీరు ! ఏమీ తెలియకపోయినా, అన్నీ తెలిసినట్టే బెట్టుగా వుండడం మీవంతు ఏవో కొన్ని మంత్ర తంత్రాల్ని మీకు తెలిసినట్టే వున్నాయని ప్రచారం చేసి పెట్టే బాధ్యత నాది !'

'బాబ్బాబూ ! మీకు పుణ్యం వుంటుంది అలాంటి పని చేయకండి నలుగురిలో నవ్వులపాలైపోతాను' అంటూ బతిమలాడుకున్నాను.

కానీ, ఆయన అన్నంత పనీ చేశారు. జగన్నాధం గారి నోటంట మాట వచ్చాక, యిక నేను నాకేమీ రాదన్నా నమ్మేవాళ్ళు లేరు వాళ్ళు బలవంతంగా నన్ను యిళ్ళకు తీసుకెళ్ళేవారు మరచిపోయినవి మరచిపోగా, నా కప్పటికి అమరంలో నాలుగైదు శ్లోకాలు మాత్రం జ్ఞప్తిలో వుండేవి కళ్ళు మూసుకుని గుక్క తిప్పుకోకుండా వాటినే అప్పగించేసేవాణ్ణి ఆదిలో నా మంత్రానికి సత్ఫలితం కలుగవచ్చునన్న ఆశ నాకు ఏకోశానా లేదు నాకు లేకపోతేనేం గానీ, నా మంత్రంపట్ల లోకులకు మాత్రం అచంచలమైన నమ్మకం కలిగింది. ఆ నమ్మకమొక్కటే ఆసరాగా, నేను నిరభ్యంతరంగా పిడుక్కూ బియ్యానికీ అదే మంత్రాన్ని వినియోగించుకున్నాను—''

ఆశ్చర్యాతిరేకంతో గోపాలం నోరు తెరిచేశాడు తాస్సేపాగి చలమయ్యగారు మళ్ళీ చెప్పసాగారు

''అనుకోడమే గానీ, దయ్యాలనేవి ఈ లోకంలో వున్నాయా చచ్చాయా గోపాలం ! ఎవడి కంటికి కనిపించాయవి ? మానవుడి భ్రమలో మాత్రమే బతికే ఆ దయ్యాల పుణ్యమా అని నేను నా జీవితంలో నుంచీ దారిద్ర్యమనే పెనుభూతాన్ని పారద్రోలుకో గలిగాను అలా కొంతకాలం గడిచాక కంటికి కానరాని దయ్యాలకే వైద్యం చేయగలిగినప్పుడు యిక మానవుల కెందుకు చేయగూడదనిపించింది. అదీ ప్రారంభించాను ఆ మాట కొస్తే, ఎంతటి రాజవైద్యుడైనా తల్లికడుపు నుంచే వైద్యం నేర్చుకొని పుడతాడా గోపాలం ! లేదుగదా ! చేయగా చేయగా అదే పట్టుబడుతుంది. నా విషయంలోనూ జరిగిందదే ! అదృష్టంవల్లనో దైవానుగ్రహంవల్లనో నలుగురికి నాలుగు జబ్బులు


## మూలవ్యాధికి మంచి చికిత్స

1-1-1962వ తేది నేను డా॥ రామేశ్వరరావు గారివద్ద మొలలకు మందుతీసుకొని 3 దినములు వాడితిని నాకు చాల సంవత్సరములుగా ఉన్న ఈ మూలవ్యాధి పూర్తి గుణమైనది

జి నారాయణరెడ్డి, బత్తలపల్లి

వలయువారు **శ్రీ టి రామేశ్వరరావు,**
**శ్రీనివాస ఆయుర్వేద వైద్యశాల**
బ్రాహ్మణ వీధి, **అనంతపురం**
వారికి వ్రాయవచ్చును

## RATNAM'S N-OIL

(పై పూతకు మాత్రమే)

అంగ నరములు బలహీనత చెంది, చిన్నదైనచో తిరిగి యధాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి గలది. 1 సీసా రూ. 10/—లు. వి.పి. 1-50. కావలసినవారు ఎడ్వాన్సు పంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జంటు గుణమునకు రూ 25-0-0లు. వి పి రూ. 2-00

**డాక్టర్ రత్నం సన్స్,** (Fstd 1904)
మలకపేట బిల్డింగ్స్, ఆజంపూరా మార్కెట్‌వద్ద,
హైదరాబాద్ 24 (ఆంధ్రప్రదేశ్)

## మంచి పుస్తకాలు

**జీవిత రహస్యాలు** - మీ దాంపత్యసుఖానికి అనేక కామ సూత్రాలు - రూ 3-50.
**యువతి** - స్త్రీలను గురించి అనేక కుతూహల విషయాలు, రూ 3 50
**సంతానము** - గర్భనిరోధానికి 60 నవీన సులభ మార్గాలు .. రూ 3 50
*అమ్మక రహస్యాలు* వ్యాపారంలో లక్షలు సంపాదించే అనేక కొత్తదారులు రూ 6-00
*ఉద్యోగదర్శిని* - మనదేశంలోని అన్నిరకాల ఉద్యోగాలు, అర్హతలు, పొందే మార్గాలు రూ 5 00
**ఆత్మజ్ఞానము** - శరీరానంతరం ఆత్మను గురించిన నవీన శాస్త్ర పరిశోధనలు, రూ 2-50
పోష్టు ఖర్చులు చితం త్రిండి వ్రస్సుకు వ్రాస్తే వి. పి పోస్టుద్వారా మీయింటికి పంపబడును

**దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్ర**

## మంచి రహస్యం

**గ్లోరియా** ద్రవాన్ని, మీ ముఖానికి రుద్ది తుడిచినంతలో అద్భుతమైన కాంతిని, మంచి అందాన్ని వెంటనే తెచ్చును ముఖంలో ముదిరూపును పోగొట్టి చక్కని లేతదనాన్ని తెచ్చును ఎండకు వచ్చే నలుపును, మొటిమలను నమ్మకంగా పోగొట్టును

వెల రూ 1-75 అన్నిషాపుల్లో దొరకును.

**JANITA PRODUCTS ELURU** A. P.

## పాదాలలో ఆనెలు

పాదాలలో ఆనెలు, కండలు పెరిగి, వేళ్ళ పొతుకుపోయి పాదము నేలపై బెట్టలేక రాళ్ళ తగిలిన త్రుళ్ళిపడు. వారు పైపూతగా వాడిన వేళ్ళతోసహా వూయించేయు గల సంజీవి వెల పోస్టుఖర్చులతో రు. 4-25న.పై.

కొక్కోకము చిత్రపటములు గలది. రు. 1-50
దాంపత్య రహస్యములు ... రు. 3-00
తెలుగు హిందీ స్వయంశిక్ష రు. 4-50

పోస్టు ఖర్చులు ప్రత్యేకము.

**ప్రభ అండ్ కో**
**3, మలయపెరుమాళ్ వీధి, మద్రాసు-1.**

## నాకాస్

నేటినుండి ఉబ్బసపు వ్యాధితో బాధపడ నవసరం లేదు ఈ వ్యాధి నిర్మూలనకుగాను 30 సం॥ల పరిశోధనా ఫలితంగా లభ్యపరచుకొనబడి, పరమహంస క్రియలగు బాలికలతో తయారైన అయుర్వేద ఔషధం. ఎంత మొండి వ్యాధికైనను తక్షణమే బాధ నివారింపజేయు ఎయేగాక కొంతకాలము సేవించిన తిరిగి చూపెట్టదు

8 ఔ రు 3-75 పోస్టేజి ప్రత్యేకం.

**ఇండియన్ మెడిసన్ హౌస్, విజయవాడ-2.**

## 20 రోజులకు మాత్రము



తగ్గింపు ధరలు. కాష్మీర్ బ్యూటీ నేనేత చీరలు. ఒక్కొక్కటి ధర రు 7/50 2 చీరలు రు 14. 3 చీరలు రు. 20. ఒకే తడవ 3 చీరలు కొనువారికి పోస్టేజి, ప్యాకింగు ఉచితం.

**బహుమతులు :—** 2 చీరలు కొనువారికి ఒక జత ఇయర్ టాప్స్. 3 చీరలు కొనువారికి ఒక బ్లవుస్, ఒక జత ఇయర్ టాప్స్. మీ ఆర్డరును వెంటనే పంపండి. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

**THE ROYAL STORES (APM)**
**Post Box No 1774, Delhi-6.**

## గర్భనిరోధం ఒక సమస్య కాదు

### "కాంట్రాసెప్" - *కుటుంబ నియంత్రణ*

కోరినప్పుడు యీ మాత్రలను లోపలికి తీసుకొనిన (తినిన) గర్భం రాదు. నమ్మకమైనది. విష సంబంధమైన వస్తువులు కలవలేదు. హాని చేయదు. **"కాంట్రాసెప్"** గర్భ నిరోధక మాత్రలు పశ్చిమ బెంగాలు గవర్నమెంటు డ్రగ్ కంట్రోలు లేబరేటరీస్‌లో పరిశోధన చేయబడినది. ఆస్పత్రులలోను, అసంఖ్యాక స్త్రీలచేతను అనేక సంవత్సరములనుండి వాడబడుచున్నది.

రెస్పో లేబరెటరీస్, కలకత్తా—13 వారి ఉత్పత్తి. వివరములకు :

———————— సౌత్ యిండియా ఏజంటు ————————

**యన్. గోపాలరావు & కంపెనీ, పార్కు రోడ్, విజయవాడ 1.**

# మిథ్యా

నయమైతే, ఆ వైద్యుడు నమ్మకమున్న వాళ్ళ పాలిటి కిక ధన్వంతరి క్రిందే లెక్క ! ఆ తరువాతి విద్య జ్యోతిష్యం. ఆ శాస్త్రాన్ని కించపరచడం నా వుద్దేశం కాదు. కానీ, నాకు జ్యోతిష్యాన్ని గురించి తెలిసింది చాలా తక్కువ. నాలుగు రాళ్ళు పైకి విసిరి, ఏదో ఒక రాయి తాకిడికి పండు క్రింద రాలితే, దాన్ని పైకి తీసి మనం కుర్రవాడిచేతిలో పెట్టడంలేదా గోపాలం ! అలాంటిదే నా జ్యోతిష్యం. కేవలం వూహతో నాలుగుమాటలు చెబితే వాటిలో ఒకటి నిజమయ్యేది. అమాత్రానికే లోకులు సంబర పడిపోయేవారు...."

పది నిముషాలవరకూ మౌనంగా వుండిపోయి ఆ తరువాత తమ ప్రసంగాన్ని యిలా ముగించారు చలమయ్యగారు.

"నన్ను గురించి నువ్వు ఏమైనా అనుకోవచ్చు గోపాలం ! నేను కృతఘ్నుణ్ణి మాత్రం గాను. నేను ప్రయోజకుణ్ణి గావడానికి తోడ్పడినవారు మీ నాన్న-గారు. ఆయన చావక్రిందికి నీళ్ళుతేవాలని నే నెన్నడూ అనుకోలేదు .."

*  *  *

ఆరోజు రాత్రంతా ఆలోచించాడు గోపాలం. చలమయ్యగారు ప్రాణప్రదమైన తమ రహస్యాన్ని తన కెందుకు చెప్పినట్లు ? ఆయనపట్ల సద్భావం కలుగకపోతే, తాను రాధను పెళ్ళాడడానికి సమ్మతించక పోవచ్చుననే అనుమానమే ఇందుకు కారణం గావచ్చు ! అయ్యో పాపం ! కన్నబిడ్డపైన ఆ ముసలాయన కెంత మమకారం !— అలనాడు జగన్నాధంగారు జాలిపడ్డట్టే, ఈ నాడు గోపాలంగూడా చలమయ్యగారిపైన జాలిపడ్డాడు

పనిలో పనిగా కాస్త ఆత్మ విమర్శకుగూడా పూనుకున్నాడు గోపాలం ! తా నేమో నిర్ధనుడు. తాను తల్లికి వ్రాసిన జాబులో ఉదహరించినట్టుగా, చలమయ్యగారి అల్లుడికి కావలసిన శుభలక్షణా లేవీ తనలోలేవు. తనలో దాగి వున్న ఆ ఉడుకు మోత్తనం చలమయ్యగారిపట్ల కోపంగానూ, ద్వేషంగానూ పరిణమించిందేమో !

మరునాటి వుదయం ఆసుపత్రికి వెళ్ళిన గోపాలానికి రాధ—ముఖం అప్పుడే మంచుదెబ్బనుంచీ కోలుకుని ప్రభాత సూర్యకిరణ సంస్పర్శలో బడలిక బాపుకుంటున్న పద్మకోరకంలా కనిపించింది. "మరేం బెంగపెట్టుకోకు రాధా ! మంచి డాక్టర్లున్నారు త్వరగా నయమైపోతుంది" అన్నాడు గోపాలం.

"బావ చెబుతున్నాడుగదమ్మా ! నయమైపోతుందిలే" అంది చలమయ్యగారి భార్య.

"బావ చెబుతున్నాడా అమ్మా !" అంది రాధ—డాక్టర్లు వుండటంకంటే, బావ చెప్పడమే ఎక్కువైనట్టు !

ఈ మిథ్యా ప్రపంచంలో ప్రేమ ఒక్కటే సత్యమైనది— అనుకున్నాడు గోపాలం ! ★




బాబా బుడన్ ఫ్రెంచి కాఫీ

'హైగ్రోన్ ఇండియన్ కాఫీ మరియు' చికోరియుక్క శ్రేష్ఠమైన మిశ్రమము. ఉత్తమమైన పద్ధతిలో బాగుగా వేచి, గాలి చేరకుండా ప్యాక్ చేయబడినది.

500 గ్రామ్సు టిన్నులలో లభించును.

తయారించువారు:

కర్ణాటక కాఫీ కంపెని
దావణగెరె సిటి
(మైసూర్ స్టేట్)

EP



మిక్కిలి వింతైన వార్త
రు. 25 లకు హోం సినిమా ప్రొజెకర్




ఇంటిలోనే అద్భుత కాలక్షేపం

అద్భుతాలు, వినోదాలు, వింతలు, సాహసాలుగల చిత్రాలను మా ప్రొజెక్టర్ మూలంగా మీ యింటిలోనే స్క్రీన్‌మీద చూడండి. బ్యాటరి టార్చి లేక ఎలెక్ట్రిసిటి AC/DC తో పనిచేయించవచ్చును. 35 ఎం ఎం ఫిలిం. సినిమాలోవలె చిత్రాలు వివిధ రంగులలో స్క్రీనుమీద నటించడం నాట్యమాడటం చూచి మీరు విస్మయం చెందగలరు డీలక్సు స్పెషల్ ప్రొజెక్టర్ ధర రు. 25/- 60 అడుగుల ఫిలిం 4' × 3' సైజు స్క్రీన్, ఆపరేటింగ్ ఇన్‌స్ట్రక్షన్స్ ఉచితం. రు. 1/- మణియార్డరుద్వారా అడ్వాన్సు పంపండి. మిగత వి పి పి. ద్వారా చెల్లించండి పోస్టేజి రు5/- ఎక్కువ గిరాకిగలదు. వెంటనే డెలివరి చేయబడును. అదనపు ఫిలిం గజం 1కి 4 అణాలు. నేడే మీ ఆర్డరు పంపండి.

HOLLYWOOD CINEMA CORP (Regd.)
2194, Kalyan Pura, Delhi-6



వచ్చే వారమే !
కొత్తగా పెళ్లి చేసుకున్న నాట్యతార పరిచయం
తెరమీద- తెరవెనుక
లో చదవండి !



హిందీ సులభంగా ఎలా నేర్చుకోవడం?

3 నెలలలో హిందీ స్వయంశిక్ష

తీరిక సమయాలలో యువతియువకులు హిందీ ధారాళముగా మాట్లాడను, చదువను, వ్రాయను అత్యల్ప కాలంలో నేర్చుకొనుటకు సులభమైన పద్ధతిలో, తేలికైన భాషలో వివరించబడినది. వెల రు. 4-50 పోస్టుఖర్చు 0-85.

బి వి. జగన్నాథ్ అం డ్ స.(పబ్లిషర్స్)
3, మునియప్ప మొదటి వీధి, మద్రాసు-1.



పండిత
డి గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17